రాములోరికి నిత్య వైభవం

నిత్య కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

భద్రాచలం, అక్టోబర్ 17: భద్రాచలం సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో స్వాముల వారికి అర్చకులు బుధవారం నిత్య వైభవం నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామి వారికి సుప్రభాత సేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య పూజలు, నిత్య హోమాలు, నిత్య బలిహరణం తదితర పూజాకార్యక్రమాలు నిర్వహించారు. నిత్య కల్యాణ మూర్తులకు బేడా మండపంలో నిత్య కల్యాణం నిర్వహించి, భక్తులకు ప్రసాదాలు, శేష వస్త్రాలు అందజేశారు. దసరా సెలవులు రావడంతో భద్రాద్రి రామయ్యను దర్శించుకునేందుకు, పాపికొండలు విహార యాత్రకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు, పర్యాటకులు పెద్ద సంఖ్యలో భద్రాచలం వస్తున్నారు. దీంతో ఆలయ పరిసరాల్లో సందడి వాతావరణం కనిపిస్తున్నది.

తెల్లం వెంకట్రావు విస్తృత ప్రచారం

చర్ల: బతుకమ్మ వేడుకలో డాక్టర్ తెల్లం వెంకట్రావు

భద్రాచలం: తెల్లం వెంకట్రావును సన్మానిస్తున్న గంగాభారతి దంపతులు

చర్ల, అక్టోబర్ 18: భద్రాచలం అసెంబ్లీ స్థానం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి గా పోటీ చేస్తున్న డాక్టర్ తెల్లం వెంకట్రావు మండలంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. సీనియర్ నాయకులను కలిసి తన గెలుపునకు సహకరించాలని అభ్యర్థించారు. అటవీ గ్రామాల్లో ప్రజలకు కలుసుకుని, కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. బతుకమ్మ ఆడుతున్న మహిళల వద్దకు వెళ్లి శుభాకాంక్షలు తెలిపి, తనను గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. భద్రాచలం పట్టణంలో ప్రముఖ వైద్యుడిగా ఆయన అందరికీ సుపరిచితులే. ప్రజలు సాదర స్వాగతం పలుకుతున్నారు.

భద్రాచలం, అక్టోబర్ 18: బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు పట్టణంలో బుధవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. రాజీవ్ నగర్ కాలనీలో ప్రచారానికి వచ్చిన ఆయనను పార్టీ నాయకురాలు జాస్తి గంగాభారతి దంపతులు తమ ఇంటికి ఆహ్వానించి, పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి సన్మానించారు.

పర్ణశాల, అక్టోబర్ 18: మండలంలోని పాత జిన్నెల గూడెం, పర్ణశాల గ్రామాల్లో డాక్టర్ తెల్లం వెంకట్రావు బుధవారం రాత్రి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. జడ్పీటీసీ సభ్యురాలు తెల్లం సీతమ్మ, ఎంపీపీ రేసు లక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఒక్కోచోట.. ఒక్కో రూపంలో..

దర్శనమిచ్చిన అమ్మవారు

ప్రత్యేక పూజలు చేసిన భక్తులు

భద్రాచలం: శాంతినగర్‌లో అన్నపూర్ణాదేవిగా..

దుమ్ముగూడెం: లలితాదేవి అవతారంలో..

పర్ణశాల: ధనలక్ష్మీదేవి అవతారంలో..

భద్రాచలం: తాతగుడి సెంటర్‌లో గాయత్రీదేవిగా..

భద్రాచలం, అక్టోబర్ 18: పట్టణంలోని వివిధ కాలనీల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో అమ్మవారు బుధవారం వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. గాయత్రీదేవి, అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నైవేద్యాలు సమర్పించారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

పర్ణశాల, అక్టోబర్ 18: పర్ణశాల రామాలయంలో జరుగుతున్న దేవీ నవరాత్రోత్సవాల్లో భాగంగా బుధవారం అమ్మవారు ధనలక్ష్మీదేవి రూపంలో దర్శనమిచ్చారు. అర్చకులు శేషకిరణ్ కుమారాచార్యులు, అమరవాది శ్రీకాంతాచార్యులు, నరసింహాచార్యులు పూజలు చేశారు. అమ్మవారిని భక్తులు దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

దుమ్ముగూడెం, అక్టోబర్ 18: శ్రీదేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా లక్ష్మీనగరంలో కనకదుర్గ అమ్మవారు బుధవారం శ్రీలలితాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి అర్చకులు రాజగోపాలాచార్యులు తెల్లవారుజామున విశేష పంచామృతాభిషేకాలు, ఉత్సవమూర్తులకు అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారిని భక్తులు దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఏఎస్పీ

పర్ణశాల, అక్టోబర్ 18: దుమ్ముగూడెం మండలంలోని పోలింగ్ కేంద్రాలను బుధవారం భద్రాచలం ఏఎస్పీ పంకజ్ పరితోష్ పరిశీలించారు. కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. పైడిగూడెం, సీతానగరం, గౌరారంతోపాటు 40 పోలింగ్ కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ఆయన వెంట సీఐ దోమల రమేష్ ఉన్నారు.

అడవితోనే జీవనోపాధి

మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్

భద్రాచలం, అక్టోబర్ 18: మారుమూల గ్రామాల్లోని ఆదిమ గిరిజన తెగ(పీవీటీజీ)లను పోషిస్తున్నది అడవేనని భద్రాచలం ఐటీడీఏ పీఓ ప్రతీక్ జైన్ అన్నారు.సామూహిక అటవీ గుర్తింపు హక్కు పత్రాల జారీపై ఐటీడీఏ సమావేశ హాలులో బుధవారం వర్క్ షాప్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. గిరిజనులకు ఈ హక్కు పత్రాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అటవీ ప్రాంతాల్లో దొరికే తేనె, వెదురు, జిగురు తదితర వనరులతో జీవనోపాధి అవకాశాలు పీవీటీజీలకు ఉన్నాయన్నారు. ఏపీవో (జనరల్) డేవిడ్ రాజ్, పీవీటీజీ సురేష్ బాబు, ఉమ్మడి ఖమ్మం జిల్లా అటవీ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

'ప్రభుత్వ స్థలం కేటాయించాలి'

పాల్వంచ, అక్టోబర్ 18: పట్టణంలో మున్నూరు కాపు భవనానికి ప్రభుత్వం స్థలం కేటాయించాలని మున్నూరుకాపు సంఘం నాయకులు రమణమూర్తి, చిన్నంశెట్టి రంగారావు, బొమ్మిశెట్టి పుల్లారావు, గంట్యాడ స్వామి నాయుడు కోరారు. వారు బుధవారం విలేకరులతో మాట్లాడారు.

హోమియోపతి వైద్య శిబిరం

మందులు ఇస్తున్న డాక్టర్ రాజేష్‌బాబు

పర్ణశాల, అక్టోబర్ 18: దుమ్ముగూడెం మండలం నల్లబెల్లి పంచాయతీ కార్యాలయంలో బుధవారం హోమియోపతి వైద్య శిబిరాన్ని పర్ణశాల పీహెచ్‌సీ హోమియోపతి డాక్టర్ రాజేష్‌బాబు నిర్వహించారు. అనారోగ్యంతో బాధపడుతున్న 85 మందిని పరీక్షించి మందులు ఇచ్చారు. దీర్ఘకాలిక రోగాలకు హోమియోపతి వైద్యంలో మంచి మందులు ఉన్నాయన్నారు. బీపీ, షుగర్ తదితర వ్యాధులకు హోమియోపతి వైద్యంతో పరిష్కారం ఉంటుందని చెప్పారు.

పబ్లిక్ ట్యాప్‌ల మరమ్మతుకు వినతి

పాల్వంచ, అక్టోబర్ 18: స్థానిక రాజీవ్‌గాంధీ కూరగాయల మార్కెట్ పోలీస్ క్వార్టర్ల వద్ద ఉన్న పబ్లిక్ ట్యాంపులను మరమ్మతు చేయించాలని కోరుతూ కూరగాయల వ్యాపారస్తులు, చిరు వ్యాపారులు బుధవారం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఖురేషి, ఖలీం, బురాన్, ఖాజా ఖురేషి, జమ్ముల శ్రీను, అశోక్, శ్రీకాంత్, భీమా తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.

NT-320501-All

HMDA అప్రూవ్డ్ ప్లాట్లు

★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.

NT-320354

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

PLOT FOR SALE

★Iconic infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవే లలో. ఫోన్: 9154102338.

KMM-NT-320527

CHANGE OF NAME

I, **APURI SUKESINI DEVI** (old name), W/o. Apuri Ramanaiah, R/o. H.NO. 11-9-32, Burhanpuram, Khammam Urban Mandal, Khammam District, Telangana-507001, Changed my name as **APURI SUKESHINI** (New name). Henceforth,I shall be called as **APURI SUKESHINI** for all purposes.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.